క్లుప్తంగా

వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



మోర్తాడ్ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ కనక ప్రసాద్ డిమాండ్ చేశారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని ఆయన కోరారు. సోమవారం మోర్తాడ్‌లో మాట్లాడారు. సమావేశంలో బాల్కొండ నియోజకవర్గం ఇన్‌చార్జి మంద ప్రభాకర్, జోగు కాశీరాం, పాలెం భూమేశ్వర్, కనక నర్సయ్య, నాగం రాజేశ్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేయాల్సిందే..



బోధన్ : ఈసారి పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి ఇనసపల్లి అశోక్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలోని నిర్వహించిన తాలూకా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో నియోజక వర్గ స్థాయి సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇన్‌చార్జి శనిగరం మురళి కృష్ణ, ఎంఎస్‌పీ సీనియర్ నాయకుడు మానికోల్ల గంగాధర్, నాయకులు లక్ష్మిగారి భూమయ్య తదితరులున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



ఆర్మూర్‌టౌన్ : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రమేశ్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలో సోమవారం పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డెంగీ మాసోత్సవాల సందర్భంగా సంతోష్‌నగర్‌లో ఇంటింటికీ తిరుగుతూ సీజన్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో వైద్య అధికారులు సాయి, ఆనంద్ పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు



రుద్రూర్ : మండలంలోని సులేమన్ నగర్‌లో పారిశుధ్య పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. సర్పంచ్ షేక్ ఖాదర్ పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ రోడ్లపై, మురికి కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా తొలగించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా పనులు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

హెల్త్ క్యాంప్‌ని వినియోగించుకోవాలి



ఎడపల్లి(బోధన్) : ఈనెల 19న నిర్వహించే మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్ అన్నారు. సోమవారం ఎడపల్లి మండలకేంద్రంలోని రైతువేదికలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఆయుష వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో బుధవారం క్యాంప్ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే సతీమణి ఆయూషా ఫాతిమా, బాబర్,హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు వేసెక్టమీ ఆపరేషన్లు

ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్ పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో మంగళవారం మగవారికి కుటుంబ నియంత్ర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రమేశ్ తెలిపారు. కుటుంబ నియంత్రణ శాశ్వత పద్ధతుల ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేస్తున్నామన్నారు.

రూరల్ సీఐపై చర్యలు తీసుకోవాలి



ఆర్మూర్‌టౌన్ : మంత్రి ప్రశాంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించడానికి వెళ్లిన వేల్పూర్ మండల మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తించిన రూరల్ సీఐ గోవర్ధన్ రెడ్డిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి ఆరెపల్లి సాయిలు డిమాండ్ చేశారు. రూరల్ సీఐ తీరుకు నిరసనగా ఆర్మూర్ పట్టణంలో సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎండీఎం కార్మికులు రాస్తారోకో నిర్వహించారు.

ఇరుకు వంతెనతో ఇబ్బందులు

- హామీలిచ్చి నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్తుల మండిపాటు



శిథిలావస్థకు చేరిన వంతెన గోడలు



మదన్‌పల్లిలో ఇరుకైన వంతెన

మాక్లూర్ : మండలంలోని మదన్‌పల్లిలో నిజాంసాగర్ కెనాల్‌పై ఉన్న ఇరుకైన వంతెనతో గ్రామస్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంతెన నిర్మించి సమస్యను పరిష్కరించాలని ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేకుండాపోతుందని గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. గ్రామం మధ్య నుంచి నిజాంసాగర్ ప్రధాన కాల్వ ఉంది. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా నిజాం కాలంలో వంతెన నిర్మించారు. కాలక్రమేణా గ్రామం విస్తరించింది. జనాభా పెరిగింది. అంతేకాకుండా నిజామాబాద్ నుంచి మాణిక్‌భండార్, ఒడ్డెట్‌పల్లి, మదన్‌పల్లి నుంచి మనోహరబాద్ వరకు ఆర్టీసీ బస్సు నడుస్తుంది. ప్రతినిత్యం వందలాది వాహనాల రాకపోకలు ఉంటాయి. మాక్లూర్, నందిపేట తదితర ప్రాంతాలకు చెందిన వాహనదారులు డిచ్‌పల్లి తదితర ప్రాంతాలకు వెళ్లాలనుకుంటే ఈ రహదారినే ఎంచుకుంటారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ రహదారిపై మదన్‌పల్లిలో ఉన్న ఇరుకైన వంతెన కారణంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఇప్పటికైనా పాలకులు స్పందించి నూతన వంతెన నిర్మించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ఓట్ల సమయంలోనే..



ఐదేళ్లకొకసారి ఓట్లకోసం గ్రామానికి వచ్చే ప్రతి నాయకుడికి వంతెన విషయం చెబుతున్నాం. గెలిస్తే నూతన వంతెన నిర్మిస్తామని హామీ ఇచ్చి తీరా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ ఇరుకైనా వంతెనతో అవస్థలు పడుతున్నాం. ఇప్పటికైనా పాలకులు స్పందించి కొత్త వంతెన నిర్మాణంకు నిధులు మంజూరు చేయించాలి.

– పురం లక్ష్మణ్, మదన్‌పల్లి, మాక్లూర్

ఎంపీ లాడ్స్ నిధులు మంజూరు



నిధుల మంజూరు కాపీని అందజేస్తున్న ఎంపీ అర్వింద్



ముప్కాల్‌లో ప్రొసీడింగ్ ఇస్తున్న బీజేపీ నాయకులు



లక్ష్మీ నర్సింహస్వామి ఆలయానికి ప్రొసీడింగ్..

బాల్కొండ : ఎంపీ అర్వింద్ ముప్కాల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎంపీ ల్యాడ్స్‌ను నిధులను మంజూరు చేశారు. ప్రొసీడింగ్ కాపీలను సోమవారం మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మండల కేంద్రంలో నరసింహస్వామి ఆలయానికి రూ. 4.5 లక్షలు, ఆర్యవైశ్య సంఘ ప్రహరీ నిర్మాణానికి రూ.4.5 లక్షలు, కొత్తపల్లిలో గంగపుత్రుల సంఘ భవన నిర్మానానికి రూ. 4 లక్షల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు పద్మ, చిలుక దినేష్, దిలీప్, నరేశ్, భూమేశ్వర్, రాము, నర్సింగ్‌దాస్ తదితరుల పాల్గొన్నారు. బీజేపీ టిఫిన్‌బైటక్ నిర్వహించారు.

వేల్పూర్ : వేల్పూర్ మండలంలో మూడు గ్రామాలకు ఎంపీ ధర్మపురి అర్వింద్ నిధులు మంజూరు చేసినట్లు బిజేపి బాల్కొండ నియోజకవర్గ కన్వీనర్ మల్కన్నగారి మోహన్ సోమవారం తెలిపారు. వేల్పూర్‌లో టైలర్ భూమేశ్ ఇంటి నుంచి భాస్కర్‌రెడ్డి ప్లాట్ల వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 4.95 లక్షలు, పడగల్‌లో యాదవసంఘం కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ. 4.50 లక్షలు, మోతెలో గౌడసంఘం కమ్యూనిటీ హాలు ప్రహరీ నిర్మాణానికి రూ. 4.50 లక్షలు మంజూరైనట్లు వెల్లడించారు.

పెర్కిట్(ఆర్మూర్) : ఆర్మూర్‌లోని లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ ఆవరణలో కమ్యునిటీ హాల్ నిర్మాణానికి ఎంపీ అర్వింద్ రూ.5 లక్షలను మంజూరు చేశారు. పెర్కిట్‌లో సోమవారం ఆర్మూర్ ప్రజా ఐక్య సమితి సర్వ సమాజ్ సభ్యులను నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాన్ని ఎంపీ అందజేశారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



టిఫిన్ బైటక్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు

బోధన్‌రూరల్(బోధన్) : బోధన్ మండలంలోని బండార్‌పల్లి సమీపంలోని రాజన్న చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం టిఫిన్ బైటక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డి మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సీనియర్ నాయకులు నర్సింహరెడ్డి, అస్లెంబీ కన్వీనర్ శ్రీధర్, మండలాధ్యక్షులు మోస్రా పోశెట్టి తదితరులున్నారు.

బీఆర్ఎస్ మాత్రమే సొంతింటి పార్టీ



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): జాతీయ పార్టీలైనయిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటు వేస్తే తెలంగాణకు చేటు చేసినట్లేనని బీఆర్ఎస్ ఒక్కటే తెలంగాణ సొంతింటి పార్టీ అని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో సోమవారం అంకాపూర్, సుర్బిర్యాల్, నందిపేట మండల వెల్మల్ గ్రామానికి చెందిన పలు కుల సంఘాల సభ్యులు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో 450 పథకాలతో రాష్ట్ర ప్రజల బతుకు చిత్రం మార్చిన గొప్ప సంస్కర్తగా సీఎం కేసీఆర్‌ను అభివర్ణించారు. నూతన రోడ్లకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకాపూర్ సర్పంచ్ మచ్చర్ల పూజిత కిషోర్ రెడ్డి, ఎంపీటీసీ ఎంసీ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు సన్మానం



న్యాయవాదులను సన్మానిస్తున్న నాయకులు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని కిసాన్‌మోర్చా ఆర్మూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా సోమవారం న్యాయవాదులకు ఘనంగా సన్మానించారు. న్యాయవాదులు లోకభూపతిరెడ్డి, పెద్దోళ్ల గంగారెడ్డి, జీవీ నర్సింహారెడ్డి, ఆలూర్ విజయ భారతిరెడ్డి, జెస్సు అనిల్‌కుమార్, అమ్దాపూర్ రాజేష్‌లను పూలమాల, శాలువతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతుల శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ నాయకులు పుప్పాల శివరాజ్, ద్యాగ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక గర్జనను సక్సెస్ చేయాలి

భీమ్‌గల్ : కార్మికుల సమస్యల పరిష్కారానికి అగస్టు 4వ తేదీన హైదరబాద్ లో తలపెట్టిన కార్మిక గర్జనను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు రాజేశ్వర్ కోరారు. భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో సోమవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కార్మిక గర్జన ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లా నాయకుడు అరవింద్, బీడీ కార్మికులు లక్ష్మణ్, అశోక్ తదితరులున్నారు.

బాల్కొండలో..

బాల్కొండ : వచ్చేనెల 8న హైదరాబాద్‌లో నిర్వహించే కార్మిక గర్జనను సక్సెస్ చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ముత్తెన్న పిలుపు నిచ్చారు. సోమవారం బాల్కొండ మండలంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అరవింద్, నజీర్, శ్రీనివాస్, పద్మ, లక్ష్మీ, స్వరూప, రాధిక పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



రెంజల్(బోధన్) : పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను స్థానిక సర్పంచ్ పంపిణీ చేశారు. మండలంలోని సాటాపూర్ జీపీ కార్యాలయంలో సోమవారం లబ్దిదారులకు సర్పంచ్ ఎఖార్‌పాష చెక్కులను అందించారు. నలుగురు లబ్ధిదారులకు నిధులు మంజూరైనట్లు వివరించారు. జీపీ పాలకవర్గం సభ్యులు, గ్రామపెద్దలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా న్యాయ దినోత్సవం



ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని విద్యహైస్కూల్‌లో సోమవారం రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు పట్వారి విద్య గోపికృష్ణ సమక్షంలో న్యాయవాదులైన ఎంకే నరేందర్, అమితాబా కిరాడ్, చిల్కకి ష్టయయ, ఖాందేష్ శ్రీనివాస్, ఖాందేష్ సంగీత, సవిత, లింబాద్రిగౌడ్‌లను పూలమాల, శాలవతో సత్కారించారు. కార్యక్రమంలో రోటకరీ కార్యదర్శి పట్వారి తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ, శ్రీధర్, రోటకీ మాజీ డిస్టిక్ క్యాషియర్ కాంతిగంగారెడ్డి తదితరులున్నారు.

రేపు విద్యుత్ వినియోగదారుల సదస్సు

బోధన్‌రూరల్(బోధన్) : సాలూర మండల కేంద్రంలోని సాలూర సబ్‌స్టేషన్‌లో 19వ తేదీన విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ కల్యాణ్ సోమవారం తెలిపారు. బోధన్ టౌన్-1, బోధన్ టౌన్-2, సాలూర మండలం పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

20న మోస్రా మండల సర్వసభ్య సమావేశం

వర్ని : ఈనెల 20వ తేదీన మోస్రా మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ పిట్లా ఉమా శ్రీరాములు వెల్లడించారు. గురువారం ఉదయం 11 గంటలకు రైతువేదికలో నిర్వహించే మండల సభకు స్పీకర్ పోచారం హాజరుకానున్నట్లు ఆమె తెలిపారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

రైతు వేదికల వద్ద నిరసన



రెంజర్లలో నిరసన తెలుపుతున్న రైతులు



కమ్మర్‌పల్లిలో మాట్లాడుతున్న రేగుంట దేవేందర్

బాల్కొండ : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రెవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఉమ్మడి బాల్కొండ మండల పరిధిలోని రైతు వేదికల వద్ద బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. రైతులకు మూడు గంటలే విద్యుత్తు సరఫరా సరిపోతుందని రైతులను అవమానపర్చేలా రేవంత్‌రెడ్డి మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల అధ్యక్షులు బద్దం ప్రవీణ్ రెడ్డి, ముస్కు భూమేశ్వర్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, రైతు సమితి అధ్యక్షులు రాజేశ్వర్ తదితరులున్నారు.

కమ్మర్‌పల్లి : తెలంగాణాలో వ్యవసాయానికి 3 గంటలు విద్యుత్ చాలని వ్యాఖ్యానించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణలు చెప్పాలని కమ్మర్‌పల్లి క్లస్టర్ రైతులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో బీఆర్ఎస్ నిర్వహించిన రైతు సభలో కమ్మర్‌పల్లి, హాసకొత్తూర్ రైతులు పాల్గొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగం కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రదర్శిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

స్పీకర్ దిష్టిబొమ్మ దహనం



కోటగిరి మండల కేంద్రంలో స్పీకర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



పోతంగల్ మండల కేంద్రంలో..



మోస్రా మండల కేంద్రంలో..

రుద్రూర్ : రేవంత్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కోటగిరి, పోతంగల్ మండల కేంద్రాల్లో సోమవారం స్పీకర్ పోచారం దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. డీసీసీ డెలిగేట్ యలమంచిలి శ్రీనివాస్ రావ్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న పోచారం రాజకీయాలు మాట్లాడినందువల్లే కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌కు వెళ్లి పరిశీలిస్తే కరెంట్ సరఫరా పరిస్థితి ఎంటో తెలుస్తుందన్నారు. రానున్న రోజుల్లో బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ వి జయం ఖాయమన్నారు. కోటగిరి, పోతంగల్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షుడు పుప్పాల శంకర్, షాహిద్, ఎంపీటీసీ కొట్టం మనోహర్, మాజీ ఎంపీపీలు గంగాధర్ దేశాయ్, గంధపు పవన్ పాల్గొన్నారు.

మోస్రాలో..

వర్ని (మోస్రా) : పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై స్పీకర్ పోచారం అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా మోస్రా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పీకర్ పోచారం దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు. స్పీకర్ హోదాలో ఉండి రాజకీయాలు మాట్లాడడం సరికాదన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శంకర్, డిసిసి డెలిగేటు ప్రవీణ్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, కిసాన్ కెత్ అధ్యక్షులు తోటరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మైసయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న వారిని అరెస్ట్ చేస్తున్న పోలీసులు

బోధన్ : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెండింగ్ బిల్లులు, ప్రభుత్వం పెంచిన నెలసరి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఇందులో భాగంగా తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టారు. పోలీసులు అక్కడికి చేరుకుని యూనియన్ నాయకులు, కార్మికులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకుడు విఠల్‌గౌడ్, ఉమా, కాంత,కవిత, రమణమ్మ, నాగరాజు, శ్యాంరావు,రూప, పుష్ప, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు



భీమ్‌గల్ : సరస్వతి విద్యా మందిర్ పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయినులు బోనాలు ఎత్తుకోగా విద్యార్థులు పోతరాజు వేషధారణతో పాఠశాల నుంచి ఊరేగింపుగా బయలుదేరి మండలంలోని పోచమ్మ గుడిలో బోనాలు సమర్పించారు. ఈ పాఠశాల హెడ్ మాస్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం



ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ సభ్యులుగా నూతనంగా ఎన్నికైన వారికి నియమక పత్రాలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయిబాబాగౌడ్ చేతుల మీదుగా అందజేశారు. పట్టణ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడుగా మందుల పోశెట్టి, అబ్దుల్ ఫయీమ్, బట్టు శంకర్, మీసాల రవి, ప్రధాన కార్యదర్శిలుగా కర్దం గంగాధర్, ఉస్మాన్, చిలువెరీ శ్రీకాంత్, షైక్ పాషా, రవి, కార్యవర్గ సభ్యులుగా పెద్ద పోశెట్టి, బండ ప్రసాద్, బాబు, దామేర రవిలను నియమిస్తు నియమక పత్రాలు అందజేశారు. అలాగే పీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా నియమితులైన కొల వెంకటేష్‌ను పార్టీ నాయకులు సన్మానించారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	మహావీరుడు – (తెలుగు) – 11.50, 06.45, 10.10 మిషన్ ఇంపాజిబుల్ (ఇం) – 3.15
స్క్రీన్-2 –	సామజవరగమన(తెలుగు)-10.00 4.10 రంగబలి (తెలుగు) 1.15 నాయకుడు – 7.10 ; బేబి – 10.25
స్క్రీన్-3 –	బేబి – 11.15, 2.50, 6.25, 10.00
స్క్రీన్-4 –	మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) – 11.00, 2.30, 6.00 9.30

సంక్షిప్తం

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



డొంకేశ్వర్(ఆర్మూర్) : ఇంటిపెద్ద దిక్కును కోల్పోయిన బాధిత కుటుంబానికి ఎంఎస్ఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. డొంకేశ్వర్ మండలం సిర్పూర్ గ్రామానికి చెందిన కాలనరేశ్ సోమవారం అనారోగ్యంతో మరణించాడు. రెక్కాడితేగాని డొక్కాడని పేద కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎంఎస్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు రూ.5వేల ఆర్థికసాయం అందించారు. చిన్నారుల బాధ్యత తీసుకున్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

రుద్రూర్ : కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన 20 మంది యువ కార్యకర్తలు సోమవారం డీసీసీ డెలిగేట్, ఎంపీటీసీ కొట్టం మనోహర్, మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి బాన్సువాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు, మున్సిపల్ కౌన్సిలర్ కాసుల రోహిత్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

నేడు అభివృద్ధి పనులపై స్పీకర్ సమీక్ష

వర్ని : ఈనెల 18వ తేదీన మోస్రా మండలంలో అభివృద్ధి పనులపై స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నట్లు జెడ్పీటీసీ గుత్ప విజయభాస్కర్ రెడ్డి వెల్లడించారు మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు రైతు వేదికలో సమీక్ష ఉంటుందన్నారు. వర్నిలోని జలాల్పూర్‌లో క్లస్టర్ సమావేశంలో స్పీకర్ పాల్గొననున్నట్లు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిరి వెల్లడించారు.

సిద్దుల గుట్టపై ఎమ్మెల్యే పూజలు



ఆర్మూర్ టౌన్ : ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్దులగుట్టపై శివాలయంలో సోమవారం ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి పూజలు చేశారు. పల్లకీసేవలో పాల్గొన్నారు. అన్నదానం చేశారు. పట్టణంలోని దేవంగ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చౌడేశ్వరీ దేవి వార్షికోత్సవంలో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత, వైస్ చైర్మన్ షేక్‌మున్ను తదితరులున్నారు.

రైతు సమావేశాలు నిర్వహించాలి

బోధన్ : బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో రైతు వేదికల వద్ద పది రోజుల పాటు రైతులతో సమావేశాలు నిర్వహించాలని ఎమ్మెల్యే షకీల్ పార్టీ శ్రేణులకు సోమవారం ప్రకటనలో తెలిపారు.

రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి..

రెంజల్(బోధన్): బందల్ల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని రెంజల్ గ్రామ రైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 20వ రోజుకు చేరుకున్నాయి. రెంజల్ గ్రామం నుండి ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి వరకు ఉన్న బందల్లరోడ్డుకు ఎనిమిదేళ్ల క్రితమే నిధులు వచ్చాయన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

వర్ని /బోధన్/ నవీపేట్/రుద్రూర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్న సమ్మె సోమవారం ఆయా మండలాల్లో 12వ రోజుకు చేరింది. సమస్యలు పరిష్కరించాలని పేర్కొంటూ కార్మికులు సోమవారం రాస్తారోకోలు చేశారు.